# జిల్లాలో 2.19 లక్షలు లబ్ధిదారులకు రూ.60.48 కోట్లు పంపిణి




**నంద్యాల, జనవరి 3, ప్రభాతవార్త:** జిల్లాలో వైయస్ పెన్షన్ కానుక కింద 2,19,244 మంది లబ్ధిదారులకు రూ.60,47,83,250లు పంపిణి చేసినట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజమహేంద్రపురంలో రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్ పెన్షన్ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా కలెక్టరుతో పాటు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ఆర్ పెన్షన్‌కానుక కింద ఆర్థికసాయం రూ.2500 నుంచి 2750లు పెంచడంతో అవ్వతాతల ముఖాల్లో ఆనందం తొనికసలాడుతుందని పేర్కొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 38317 పెన్షన్ దారులకు రూ.10.55 కోట్లు, బనగానపల్లె నియోజకవర్గంలో 37,300 మందికి రూ.10.34 కోట్లు, డోన్‌లో 32,397 మందికి రూ.8.97 కోట్లు,నందికోట్కూరు నియోజకవర్గంలో 35,905 మందికి రూ.9.82 కోట్లు, నంద్యాల నియోజకవర్గంలో 33,144 మందికి రూ.9.17 కోట్లు, పాణ్యంలో 12,063 మందికి రూ.3.31 కోట్లు, శ్రీశైలంలో 30,118 మందికి రూ.8.29 కోట్లను పంపిణి చేశారు, పెన్షన్ లబ్ధిదారులకు నేరుగా నగదు మొత్తాలను అందజేశారు. 16 రకాల పెన్షన్ లబ్ధిదారులు ఈ పెన్షన్ అందుకోవడంతో వారి ఆనందానికి అవదులు లేవని పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.




# కర్నూలు | నంద్యాల వార్త



4 జనవరి 2023 బుధవారం పేజీలు 4


## శాంతిభద్రతలకు విఘాతం.. కలుగకుండ చూడండి

- అధికారులు భాద్యతగా తమ విధులు నిర్వర్తించాలి
- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు,జనవరి 3,ప్రభాతవార్త** శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండ చూడాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదోని,పత్తికొండ డిఎస్పీలు వినోద్‌కుమార్, శ్రీనివాసులు, సిఐ ఈశ్వరయ్య,ఎస్‌ఐలు రామానుజులు,అబ్దుల్ జహీర్,విజయ్‌కుమార్,వరప్రసాద్,మల్లికార్జున తదితరులు మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ప్రశాంతమైన గ్రామాల్లో ఎవ్వరు కూడా కక్ష్యలకు తావులేకుండ చూడాలన్నారు. అధికారులు భాద్యతగా తమ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బఫర్‌లో.. బరితెగింపు..!

చెరువులు, కుంటలు, నాళాలు, వాగులు, వంకలు ఇతరత్రా నీటి వనరుల ప్రాంతాల్లో వాటి సామర్థ్యం దెబ్బతినకుండా ఉండేందుకు, పరిరక్షించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన బఫర్ జోన్ నిబంధనలు ఎమ్మిగనూరులో తుంగలో తిక్కబడ్డాయి. బఫర్ జోన్ నిబంధనలు అమలు చేసి చెరువులు, వాటి సామర్థ్యం దెబ్బతినకుండా కాపాడాల్సిన అధికారులు కంచే చేను మేసిన చందంగా రియల్ ఎస్టేట్ మాఫియా నుంచి అందినకాడికి భారీ స్థాయిలో ముడుపులు పుచ్చుకొని అడ్డగోలుగా ఎన్ఓసిలు జారీ చేయడంతో ఎమ్మిగనూరు పట్టణంలో బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు భవిష్యత్‌లో ప్రమాదం పొంచి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఎమ్మిగనూరు పట్టణ శివారులో బఫర్ జోన్‌లో భారీ ఎత్తున అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. అయితే ఈ కట్టడాలు వెనుక కొంతమంది రాజకీయ చోటా నాయకుల అండదండలు మెండుగా ఉన్నట్లు సమాచారం. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు ఉన్నప్పటికి జిల్లా అధికారులకు మసిపూసి మారేడు కాయ చేసినట్లు గత కొన్ని నెలల క్రితం బఫర్ జోన్ మ్యాప్‌ను మార్చేసి ఇష్టారాజ్యంగా అనుమతులు మంజూరు చేసినట్లు సమాచారం. జిల్లా అధికారుల కళ్లు కప్పి బఫర్ జోన్‌లో ఎట్టకేలకు అనుమతి పొందడం జరిగినట్లు సమాచారం. అయితే జిల్లా అధికారులకు "కూడ" భారీ స్థాయిలో ముడుపులు ముట్టచెప్పి అనుమతి పోందారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తమకున్న పలుకుబడితో కొంత స్థలంలో అనుమతులు పొందిన రియల్ ఎస్టేట్ అక్రమార్కులు చెరువు స్థలాన్ని కొనుగోలు చేసి బఫర్ జోన్ నిబంధనలను భేఖాతర్ చేస్తున్నా పట్టించుకునే అధికారులు లేకపోవడం తీవ్ర ఆరోపణలకు దారితీస్తోంది.

ఎమ్మిగనూరు క్రైం ప్రభాతవార్త:



- కాసుల కోసం మ్యాప్‌లను మార్చేస్తున్న వైనం
- భవన నిర్మాణం కోసం జిల్లా అధికారులకు "కూడ" కాసుల వర్షం
- అడ్డగోలుగా ఎన్ఓసిలు జారీ
- అనుమతి ఒకలా.. నిర్మాణం మరోలా.?
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు
- కన్నెత్తి "కూడ" చూడని అధికారులు

• వివరాలు 2లో

## విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో.. ఇల్లు దగ్ధం

**నందవరం, జనవరి 3, ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన వడ్డె అంజనప్ప కుమారుడు వడ్డె రంగస్వామి మంగళవారం రోజువారి వలే వ్యవసాయ పనులకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లోనుంచి పొగలురావడంతో చుట్టుపక్కలవారు గమనించి కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. అనంతరం ఆక్కడికి చేరుకున్న వారు ఇంటితాళాలను తొలగించి చూడగా ఇంటిలో మంటలు వ్యాప్తి చెందడంతో విద్యుత్ వైర్లను తొలగించి లోపలికి వెళ్లారు. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో వున్న సామాన్లు, తినుబండారాలు, దుస్తులు దగ్ధం అయినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. ఇందులో నష్టం సుమారు రూ.1.50 లక్షలు వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు రంగస్వామి వాపోయారు. నష్టపోయిన కుటుంబానికి విద్యుత్ అధికారులు ఆదుకోవాలని వారు కోరారు. ఈవిషయంపై మండల విద్యుత్ అధికారి రవీంద్రను వివరణ కోరగా కనకవీడు గ్రామంలో ఇంటిలో జరిగిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ నుండి నష్టపోయిన బాధితునికి వారు కోరిన విధంగా విద్యుత్‌శాఖ తరుపున ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేమని తేల్చిచెప్పారు.



## మృత్యుమార్గాలుగా రహదారులు..!

- జాతీయ రహదారులపై పెరుగుతున్న ప్రమాదాలు
- గాలిలో కలిసిపోతున్న ప్రజల ప్రాణాలు
- నేషనల్ హైవేపై కనిపించని సూచికలు, స్పీడ్ బ్రేకర్లు
- పెద్దమ్మ డాబా వద్ద అధికంగా ప్రమాదాలు..
- వీధిన పడుతున్న బాధిత కుటుంబాలు
- ప్రమాదాల నివారణ చర్యలేవి సార్...



**ప్యాపిలి జనవరి3 ప్రభాతవార్త:** దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానం చేయాల్సిన రహదారులు మృత్యువుకు మార్గాలుగా మారుతున్నాయి. వాహనాల రాకపోకలతో కళకళలాడాల్సిన రోడ్డు రక్తసిక్తంగా కనిపిస్తున్నాయి. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నప్పటికి నివారణ చర్యలు మాత్రం కనిపించడం లేదు. ప్రమాదాల సమయంలో హడావుడి చేసి తరువాత సంబంధింత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం..మరోవైపు వాహనదారుల ఆలసత్వం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మితిమిరిన వేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వాహనాలను నడిపి ప్రమాదాల బారిన పడి అనేక మంది ప్రాణాలను కోల్పోతున్నారు. జాతీయ రహదారి వెళ్లే ప్రాంతాలలో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోననే ఆందోళన ప్రజలలో నెలకోంది. జాతీయ రహదారులను పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం వల్ల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రభాతవార్త కథనం. మనిషికి విలువైన ప్రాణాలు ప్రమాదాల బారిన పడి గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాదాల నివారణకు పాటించాల్సిన నిబంధనలను పట్టించుకోక పోవడం ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. మండల కేంద్రమైన ప్యాపిలి మీదుగా వెళ్ళుతున్న జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. ప్యాపిలి సమీపంలోని పెద్దమ్మ డాబా వద్ద జాతీయ రహదారి జరిగిన ప్రమాదాలలో అనేక మంది మృత్యుబడికి చేరుకున్నారు. జాతీయ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికి నివారణ చర్యలు శూన్యం. జాతీయ రహదారిపై స్పీడ్‌బ్రేకర్లు లేక వాహనాలు అతివేగంగా రావడం అదుపు తప్పి డివైడర్లను డీకోన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికంగా జరుగుతున్న ప్రమాదాల వల్ల ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయం భయంగానే ప్రయాణాలను సాగిస్తున్నారు. రోడ్డుపై స్పీడుబ్రేకర్లు, మలుపులు, ప్రమాద స్థలాలను సూచించే సూచికలు మచ్చుకైనా కనిపించవు. దీనితో వాహనదారులు అయోమయానికి గురై ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనికితోడు జాతీయ రహదారులపై సగం రోడ్డు మూసివేసే విధంగా పోలీసుశాఖ ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు కూడ ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయని ప్రజలు చెపుతున్నారు. కనీసం పట్టణంలోని వచ్చే మలుపుల వద్ద కూడ స్పీడుబ్రేకర్లు లేకపోవడం శోచనీయం. ప్రమాదాలు జరిగిన సమయంలో హడావుడి చేసే బదులు రోడ్లపై స్పీడ్‌బ్రేకర్లు, సూచికలను ఏర్పాటు చేయాలని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాదాలకు నెలవుగా మారిన జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరారు.



## అమిత్ షా సభను సక్సెస్ చేస్తాం - సోము వీర్రాజు

: త్వరలో కర్నూలు రానున్న హోం మంత్రి అమిత్ షా
: భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసిన బిజెపీ
: ఈనెల 8వ తేదీకి ఖరారు అయిన కార్యక్రమం వాయిదా



2లో

**కర్నూలు, జనవరి 3, ప్రభాతవార్త :** కేంద్ర హోం మంత్రి బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా కర్నూలు నగరానికి రానున్నారు. ఆ సందర్భంగా కర్నూల్‌లో బిజెపి పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది సభ విజయవంతం చేసి తీరుతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 8వ తేదీన హోం మంత్రి అమిత్ షా కర్నూలు రానున్నట్లు ప్రోగ్రాం ఫిక్స్ అయ్యింది. తరువాత వాయిదా పడింది. కాని షా కార్యక్రమం ఖచ్చితంగా ఉంటుందని తేదీలు త్వరలో ప్రకటిస్తామని బీజేపీ ప్రకటించింది. ఈ సందర్భంగా సోము వీర్రాజు కర్నూలు నగరానికి వచ్చారు అమిత్ షా సభ పూర్తయ్యే వరకు ..

## ఫోర్త్ వేవ్ వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్




**కర్నూలు, జనవరి 3, ప్రభాతవార్త :** కరోనా ఫోర్త్ వేవ్ వస్తే ఎదుర్కోవడానికి అందరం సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ డాక్టర్లను ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలని జిల్లా. కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ డాక్టర్ల తోనూ మరియు ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ఓ వారు కరోనా ఫోర్త్ వేవ్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు, అలా మన జిల్లాకు కరోనా ఫోర్త్ వేవ్ వచ్చినట్లయితే మనము దానిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ డాక్టర్లకు మరియు ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గతంలో కోవిడ్ ఆస్పత్రులుగా ఎంపిక చేసిన వారు గతంలో మాదిరిగానే తగినన్ని బెడ్ లను, ఆక్సిజన్ ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు మాట్లాడుతూ ఆస్పత్రులకు అవసరమైతే తగినంత ఆక్సిజన్ ను సప్లై చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కరోనా ఫోర్త్ వేవ్ వస్తే అన్ని విధాల ప్రభుత్వానికి సహకరిస్తామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు విన్నవించారు. అనంతరం జిల్లాలోని ప్రైవేట్ బ్లడ్ బ్యాంకుల యాజమాన్యాలతో సమీక్ష నిర్వహించి, ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు బ్లడ్ సేకరించే సమయంలో కచ్చితంగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని వారు నిర్వహించిన క్యాంపులలో సేకరించిన బ్లడ్ నందు 30% ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. రక్త సేకరణ అనంతరం స్క్రీనింగ్ కచ్చితంగా చేయాలన్నారు మీ బ్లడ్ బ్యాంకులలో ఏ ఏ గ్రూపుకు సంబంధించిన బ్లడ్ ఎంత ఉంది అన్ని వివరాలు కూడా తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి రామ గిడ్డయ్య, ప్రభుత్వ డాక్టర్లు, ప్రైవేట్ వైద్యశాల యాజమాన్యాలు, ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వతాతలకు వైయస్ఆర్ నూతన పెన్షన్ కానుక పంపిణి

- టక్షన్‌గా 1వ తేది ఇంటివద్దకే పెన్షన్లు
- చంద్రబాబు మ్యానిఫెస్టో మోసం
- పసుపునాయకులకు కళ్లుండి కబోదిలా



**నంద్యాల క్రైం, జనవరి 3, ప్రభాతవార్త:** అవ్వతాతలకు, అక్కాచెల్లెమ్మలకు మంగళవారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో నంద్యాల మండలంలో నూతనంగా పెన్షన్లను నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా చేతుల మీదుగా ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షన్లను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తెదేపా పాలనలో పెన్షన్లు రావాలంటే అధికారుల చుట్టు, కార్యాలయాల చుట్టు తిరిగి విసిగిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన పిమ్మట ప్రతిష్టాత్మకంగా సచివాలయాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 50 గృహాలకు ఒక వాలింటీర్‌ను ఏర్పాటు చేసి తెల్లవారక ముందే 1వ తేదిన టక్షన్‌గా ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. మా కష్టాలను గుర్తించిన జగనన్నకు వారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల మండలంలో నూతనంగా 1050 పెన్షన్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కాడాలేని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఉంది. కళ్లుండి కబోదిలా పచ్చనాయకులు వ్యవహారిస్తున్నారని స్పష్టం చేశారు. అభివృద్ధి పథకాలపై తప్పుదోవ పట్టించేవిధంగా విషప్రచారాలకు చంద్రబాబు పాల్పడుతున్నారని అరోపించారు. చంద్రబాబు ఇదేం ఖర్మ సభలో ఎంతో మంది మరణాలకు దారితీసిందని అవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో పచ్చి మోసం ప్రజలను దారుణంగా మోసం చేశారని అరోపించారు. ఇప్పుడు మాయమాటలతో సభలలో మాట్లాడి ఓట్టుదండుకోవడమే తెలుసని, ప్రజలకు మంచిచేయాలన్న ఉద్దేశం ఏమాత్రం లేదన్నారు. జగనన్న ఇచ్చిన హామిలనే కాక అదనంగా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. ప్రజల అండదండలు వైయస్ఆర్‌కు ఎల్లవేలలా ఉంటాయని 2024 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు, కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీత అమృతరాజు, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఎంపిపి శెట్టి ప్రభాకర్, తహాశీల్దార్ శ్రీనివాఉలు, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, వైసీపీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇన్‌చార్జీలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదరించి ఆదుకోండి..

- అనారోగ్యం వలన ఆసుపత్రిలో చేరిన మిత్రుడికి చేయిచేయి కలిసి చేయూతనిస్తున్న ఆప్తమిత్రులు

**ఆదోని,జనవరి 3,ప్రభాతవార్త** ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న..దైవం మనుష్య రూపేణా..భగవంతుడు ఏక్కడోలేడు..సాటి మనిషికి ఆపదకలిగినప్పుడు ఆదుకునే తత్వంలో మనిషి రూపంలోనే దాగి వున్నాడు. అదిగో చూడు వారే ఆ మహానుభావులు ఇలాంటి మాటలు మనం అప్పుడప్పుడు వింటూ ఉంటాము. ఇప్పుడు మీవంతు కూడా వచ్చింది. ఆసుపత్రిలో చేరిన మిత్రుడు అంతుచిక్కని సమస్యతో విలవిలలాడుతుంటే ఆ తల్లి తల్లడిల్లిపోతూ,మిత్రుడి సోదరుడు సతమతమవుతూ కన్నీరుమున్నీరవుతుంటే వారిని చూసి చలించిన బాల్యమిత్రులు మాతో ఆడుకుంటూ చలాకీగా తిరిగే తోటి మిత్రుడికి కాసంతా అందించడానికి మీకు మేమందరం ఉన్నాము. అధైర్యపడకండి వైద్యం కొరకు ఎంతైనా ఖర్చు కానీ మేము చూసుకుంటామంటూ చేయిచేయి కలిపి సోషల్ మీడియా ద్వారా తోటి మిత్రులకు,సమాజంలోకి తీసుకెళ్లిన సంఘటన ఆదోనిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదోని పట్టణంలో గణేష్ సర్కిల్‌లో నివాసం ఉంటున్న ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన సత్య మారుతి వృత్తిరీత్య ఫోటోగ్రాఫర్(ఈ మద్యనే తండ్రి అనారోగ్యంతో మృతిచెందాడు) జనవరి 1న ఫిట్స్ వచ్చి ఓ ప్రైవేటు నర్సింగ్‌హోంలో చేరితే మరుసటి రోజు వరకు వైద్యం అందించిన డాక్టర్లు సిటీ స్కాన్ తీయించిన తరువాత చూస్తే మెదడులో రక్తం గడ్డకట్టింది. ఇక్కడ కష్టం మెరుగైన వైద్యం కోసం కర్నూలులో ఉన్న ఓ ప్రైవేటు మెడిక్యూర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. విషయం తెలుసుకున్న మిత్రులు రమేష్‌రెడ్డి బల్లారపు(వార్తపత్రిక ఆదోని ఆర్‌సి ఇంచార్జ్) సింగం ఆనంద్,అంజిని కుమార్ మరో ఇద్దరు వైద్యశాలకు వెళ్లి మిత్రుడి పరిస్థితిని చూశారు. తల్లి, సోదరుడు లక్షలు కావాలి ఎలా..?చేతికందొచ్చిన చెట్టంత కుమారుడు మంచాన పడేసరికి ఏం చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే అమ్మ మీరేమీ అధైర్యపడకండి బాల్యమిత్రులైన మేమందరం ఉన్నాము. సత్యని కాపాడుకుంటాము,మీరు ధైర్యంగా ఉండండి అని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి చేయిచేయి కలిపి సోషల్ మాధ్యమాల ద్వారా బాల్యమిత్రులను,మానవత్వం చాటుకునే వారిని ఓ తాటిపై తీసుకొచ్చి వైద్యం కొరకు సుమారు రూ.లక్షకు పైగా సహాయం అందిస్తున్నారు. ఆపరేషన్ వైద్యం కొరకు మరో రూ.2లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలుసుకుని మానవత్వం ఉన్న వారందరు చేయిచేయి కలపండని కోరుతున్నారు. మనిషి మనుగడలో వృత్తిరీత్యనో లేక సంసార సాగరంలో మునిగితేలి నేను నా కుటుంబం అనే బరువు భాద్యతల నడుమ బ్రతికేస్తున్న నేటి కాలంలో సాటి మనిషికి అనారోగ్య సమస్య వచ్చినప్పుడు మనిషి జాతిలో మానవత్వం పరిమళించిన వేల ఆ కుటుంబానికి ఎవరు లేరు, వారి స్థితి గతులను చూస్తే కూడా పూటగడవని కుటుంబంలో పుట్టిన ఓ సాదారణ వ్యక్తికి అనుకోకుండా అంతుచిక్కని అనారోగ్యంతో మంచాన పడిన ఆ యువకుడిని మానవత్వం ఇంకా బ్రతికే ఉందని మనమందరం నిరూపించుకుందాం రండి కదలిరండి చేయిచేయి కలిపి తోచినంత సాయం చేసి ఓ తల్లికి కొడుకుని ఇద్దాం..ఓ తమ్ముడికి అన్నయ్యను ఇద్దాం..సాయం చేయదలచిన వారు ఫోన్ పే 9959314496, 6281081365కు పంపాలని కోరారు. మానవసేవే మాధవసేవ..దైవం మనుష్య రూపేనా..



# బఫర్ లో..బరితెగింపు..!

(తరువాయి)

**– అడ్డగోలుగా అనుమతులు..**

బఫర్ జోన్‌లో బిల్డింగులు నిర్మాణం చేయడమే పెద్ద తప్పయితే..ఆయా భవనాలను గుర్తించి కూల్చివేయాల్సిన అధికారులే వారికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ, మునిసిపల్ యాక్ట్ ప్రకారం వాగు, కాలువ లాంటి వాటికి పదిమీటర్ల వెడల్పుతో ఉంటే తొమ్మిది మీటర్ల దూరం తర్వాత మాత్రమే అనుమతివ్వాల్సి ఉంటుంది. ఒకవేళ 10మీటర్ల కంటే ఎక్కువ వెడెల్పు ఉంటే హద్దు దాటిన తర్వాత 30 మీటర్ల దూరం ఉంటేనే అనుమతివ్వాలి. చెరువులు, కుంటలకు 10 హెక్టార్లలోపు ఉంటే 9మీటర్ల వరకు బఫర్ జోన్‌గా నిర్ణయిస్తారు. 10 హెక్టార్ల కంటే ఎక్కువ ఉంటే 30 మీటర్ల దూరం తర్వాత మాత్రమే కట్టడాలకు అనుమతిస్తారు. చిన్న కాలువలకు మూడుమీటర్ల వరకు అనుమతివ్వకూడదు. పెద్ద స్థాయి నది పరివాహక ప్రాంతాల్ల ఎఫ్‌టీఎల్ నుంచి 50 నుంచి 100 మీటర్ల వరకు అనుమతివ్వకూడదు. కానీ ఎమ్మిగనూరు పట్టణ శివారులో ఉన్న బఫర్ జోన్ కు మాత్రం అధికారులు అలాంటి నిబంధనలేమి పట్టించుకోకుండా భవనాల నిరా ్మణాలకు యథేచ్ఛగా అనుమతులు మంజూరు చేశారన్న విమర్శలున్నాయి. ఆయా అనుమతులు మాటున సంబంధిత వ్యక్తులు నిర్మాణాలు చేపట్టి విక్రయించడం, లేదా ఎవరికైనా అద్దెలకు ఇచ్చుకుని అక్రమార్జన చేస్తున్నట్టుగా తెలుస్తోంది. గతంలో ఇక్కడ పనిచేసి, ప్రస్తుతం బదిలీ అయిన అధికారులు “కూడ” కొందరు ఆయా భవనాల నిర్మాణాలకు అనుమతులిచ్చారన్న వాదన వినిపిస్తోంది. దానికిగాను భారీగానే ముడుపులు అందుకున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అలా ఒకరిని చూసి మరొకరు తమ బిల్డింగులను పెద్ద భవంతులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న వాదన వినిపిస్తోంది. కాగా ఎవరైనా అధికారులు వచ్చినా వారికి ఎంతో కొంత ముడుపులు ముట్టజెప్పడంతో పాటు తమ దగ్గర గతంలో ఉన్న అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలను చూపుతుండంతో చేసేదేమి లేక అధికారులు వెనుదిరుగుతు న్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**– కూల్చివేత కొంతవరకే.?**

అక్రమ కట్టడాల లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమైన అదికారులకు బఫర్ జోన్లలో నిర్మిస్తున్న నిర్మాణాలు కనిపించడం లేదా.?అన్న వాదన వినిపిస్తోంది. ఇటీవల కాలంలో ఎమ్మిగనూరు పట్టణ శివారులో నాలుగైదు అంతస్థులు భవన నిర్మాణం చేపడుతున్నా అధికారులు మాత్రం ఇప్పటి వరకు అటువైపు కన్నెత్తి చూడలేదంటే వారు కాసుల కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా..? లేక రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులకు తలొగ్గి గమ్మునుండి పోయారా.? అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలపై దృష్టిసారించిన అధికారులు కొందరి పైనే తమ ప్రతాపం చూపుతున్నారని..మరి మిగిలిన భవనాల పరిస్థితేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు “కూడ” స్పందించి బఫర్ జోన్లలోని బిల్డింగులపై, వాటికి అనుమతిలిచ్చిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## త్వరలో కర్నూలు రానున్న హోం మంత్రి అమిత్ షా

**(తరువాయి)** నగరంలోనే ఉండనున్నారు. సభ ఏర్పాటు చేసే ఎస్టీబీసీ కళాశాల మైదానాన్ని స్థానిక నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లాలోని బిజెపి నేతలతో ఆయన సమావేశమయ్యారు కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అమిత్ షా సభను సక్సెస్ చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం రాముల వారిని ఆంధ్రప్రదేశ్‌కి అప్పచెప్పి అప్పుడు రాజకీయాలు మాట్లాడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు కెసిఆర్ ను హెచ్చరించారు. కర్నూలు లో తనను కలిసిన మీడియాతో సోము వీర్రాజు మాట్లాడుతూ టిఆర్ఎస్‌కి విఆర్ఎస్ ఇచ్చి బిఆర్ఎస్ అంటూ కేసీఆర్ పగటి కలలు కంటున్నారని వ్యంగ్యోక్తులు విసిరారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అడ్డుపడి ఇప్పుడు కేసీఆర్ ఆంధ్రా అంటూ రాజకీయ కూని రాగాలు తీయడం ఏంటని ప్రశ్నించారు. ప్రాంతీయ వాదంతో ఉన్మాదిలా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై మాట్లాడ్డానికి సిగ్గుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలు సమావేశాలు పై వైసీపీ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవోపై సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే రోడ్ల పై పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన వైసీపీ సభలు,సమావేశాలు నియంత్రణ చేస్తూ తీసుకుని వచ్చిన జీవో పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు అప్ లోడ్ చేయలేదన్నారు. ఈ కారణంగా ప్రభుత్వ కోణం పై అనుమానాలు వస్తున్నాయి అన్నారు. రాజకీయ సభల్లో వరుసగా సామాన్యులు ప్రాణాలు పోగొట్టుకున్న దుర్ఘటనకు కారణాలు అన్వేషణ చేయాలన్నారు. ఈ తరహా సంఘటనలు జరగకుండా చేయడానికి అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలు ఏంటన్నారు.

## వీఆర్ఓ, వీఆర్ఏలపై అనుచిత వ్యాఖ్యలు తగదు

**ఓర్వకల్, జనవరి03, ప్రభాతవార్త ;** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వీఆర్వోలు, వీఆర్ఏలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని సీఐటీయూ మండల అధ్యక్షులు జి.శ్రీధర్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి గ్రామాల్లో మూల స్థంభమైన వీఆర్వో, వీఆర్ఏలు పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే, వీఆర్వో, వీఆర్ఏలను తొలగిస్తే గ్రామాలకు పట్టిన పీడ వదులుతుందని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. ఎమ్మెల్యే భూదందా విషయంలో వీరు సహకరించకపోవడం వల్ల, అవినీతిలో అందరికన్నా ముందు వరుసలో ఎమ్మెల్యే వాళ్ల ఉంటున్నారు. మా గ్రామ సేవకులు ఎవరైనా అవినీతికి పాల్పడితే పై అధికారులకు తెలియజేసి మన్నించాల్సిందిపోయి హద్దు మీరి మాట్లాడారన్నారు. ఆయన మాటలను వెనక్కు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సేవకుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఇప్పటికైనా మనసు మార్చుకుని గ్రామసేవకులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రాజశేఖర్‌రెడ్డి, బాల మద్దిలేటి, శివప్రసాద్, జనార్దన్, గోపీ, కిషన్, శ్రీధర్, అలాగే వీఆర్ఏల సంఘం ఉపాధ్యక్షులు టి.శేఖర్, మహబూబ్‌బాషా, కార్యదర్శి అక్బర్, విజేయుడు, వెంకటకృష్ణ, స్వాములు, రామాంజనేయులు, మధునాయుడు, ఫైరస్ హసన్, శివుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో వైద్యసేవలు

**గడివేముల, జనవరి03, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో మంగళవారంనాడు మండల వైద్యురాలు డాక్టర్ జబీన్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్యసేవలు అందించారు. గ్రామంలో ఎటూ కదలలేని స్థితిలో ఉన్న రోగులకు, వివిధ జబ్బులతో బాదపడుతున్న వారికి వైద్యసేవలు అందించారు. అలాగే స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మద్యం బార్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రొహిబిషన్ అధికారి

**ఆదోనిటౌన్, జనవరి03, ప్రభాతవార్త ;** పట్టణంలోని మద్యంబార్లను మంగళవారం జిల్లా ప్రొహిబిషన్ అధికారి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక మధురిమ, రెడ్‌చిల్, దీప్తి బార్‌లను తనిఖీ చేశారు. బార్‌లలో మద్యం నాణ్యతను పరిశీలించారు. అలాగే రికార్డులను, మద్యం స్టాకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా పట్టణంలో మూడు బార్‌లను తనిఖీ చేశామని, బార్‌లో ఎలాంటి నాణ్యత లోపంలేదని, సక్రమంగా ఉన్నాయని తెలియజేశారు. ఈయనతో పాటు సీఐ, సిబ్బంది ఉన్నారు.

## కుమారస్వామికి ప్రత్యేక పూజలు

**మద్దికెర,జనవరి 3,ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత కొలిచిన వారికి కొంగుబంగారంగా సంతాన ప్రాప్తిగా వెలుగొందుతున్న శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం,అర్చనలు, మహా మంగళారతి తదితర విశేష పూజలు చేశారు. ఈ పూజల్లో గ్రామప్రజలు భక్తాదులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## చెన్నకేశవరెడ్డిని ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలి

**పత్తికొండ,జనవరి 3,ప్రభాతవార్త :** విఆర్‌ఓలు,విఆర్ఏలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని ఎమ్మెల్యే పదవి నుండి తొలగించాలని విఆర్ఏ సంఘం తాలుక అధ్యక్షులు సోమన్న,బ్రహ్మయ్య, హరి,పులిశేఖర్,లింగన్నలు డిమాండ్ చేశారు. మంగళవారం విఆర్ఓ,విఆర్ఏల సంఘం నాయకులు విధులు బహిష్కరించి స్థానిక అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఓ,విఆర్ఏలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి మనోబావాలు దెబ్బతీయడమేనన్నారు. విఆర్ఓ,విఆర్ఏలు రాత్రనక,పగలనకా ప్రజలకు అందుబాటులో పనిచేస్తుంటే ఇలా అనుచితవ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబాఫక్రుద్దీన్,షరీఫ్,పులి,పులికొండ తదితరులు పాల్గొన్నారు.

## అట్యాపట్యా క్రీడల్లో ప్రతిభను చాటిన కస్తూరిబా విద్యార్థులు

**తుగ్గలి,జనవరి 3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అట్యాపట్యా రాష్ట్రస్థాయి క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి 3వ బహుమతి గెలుపొందినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ కవిత తెలిపారు. అలాగే కస్తూరిబా గాంధీ పాఠశాలలో డాక్టర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. కంటి సమస్యలున్న విద్యార్థులకు కంటి చికిత్స అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అలాగే క్రీడలనుద్దేశించి ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోనూ చురుకుగా రాణించి పాఠశాల,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## “హిందూ శ్మసనవాటికపై నిర్లక్ష్యం తగదు - బిజెపి”

**కొలిమిగుండ్ల, జనవరి 3, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల హిందూ శ్మశానవాటిక రహదారి అస్థవ్యస్థంగా మారి, హిందూ సమాజం ఇబ్బందులు పడుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం తగదని బిజెపి మండల అధ్యక్షులు కోనేటి వేణుయాదవ్ పేర్కొన్నారు. వేణుయాదవ్ ఆధ్వర్యంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రామసుబ్బయ్య, లక్ష్మీదేవి, రఘురాం, అర్ఎస్ఎస్ నాగేంద్రారెడ్డి తదితరులు మంగళవారం తహశీల్దార్ ఆల్‌ఫ్రైడ్‌కు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గతంలో వినతిపత్రం సమర్పించి, సమస్య పరిష్కరించాలని కోరడం జరిగిందని తహశీల్దార్ దృష్టికి తీసుకవచ్చారు. హిందూ శ్మశానవాటిక బాగు కోసం త్వరగా చర్యలు చేపట్టాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్రమణ్యం, పుల్లారెడ్డి, అనిల్, శ్రీనివాసులుశెట్టి, సాయిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలి

**ఆదోనిటౌన్, జనవరి03, ప్రభాతవార్త ;** ఆదోనిలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ న్యాయ రాజధానిలో భాగంగా న్యాయశాఖకు సంబంధించిన కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు అందుకు విరుద్ధంగా కృష్ణానది పరివాహక ప్రాంతానికి గానీ దాని ఉప నదులకు గానీ ఎలాంటి సంబంధంలేని విశాఖపట్టణానికి కృష్ణానది యాజమాన్య బోర్డును తరలించడం విడ్డూరమని, ఇది రాయలసీమకు తీవ్ర అన్యాయం చేయడమేనని, నిత్యం కరువుతో సహజీవనం చేస్తున్న రాయలసీమ ప్రాంతానకి నీటి వాటా హక్కు సక్రమంగా అందాలంటే కేఆర్ఎంబీ బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల నీటి వినియోగానికి, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు కర్నూలు జిల్లాలోనే ఉన్నందున కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులోనూ ఏర్పాటు చేసి రాయలసీమలో న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరాముడు, రాఘవేంద్ర, అజయ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై మండిపడిన గుడిసె శివన్న

**ఆదోనిలీగల్, జనవరి03, ప్రభాతవార్త ;** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై ఏపీ బీసీ సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన హామీల్లో భాగంగా ఏపీకు రావాల్సిన బకాయిలను ఇవ్వకుండా హేళనగా మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ఏపీవాసులను తరిమికొట్టండి అని చెప్పిన కేసీఆర్ నేడు ఏ ముఖం పెట్టుకొని ఏపీ వాసులను ఓట్లు అడిగేందుకు బీఆర్ఎస్ పార్టీ ముందుకు వస్తున్నారని దుయ్యబట్టారు. నీకు నీ పార్టీకి కనీసం సిగ్గు, శరం ఉందా, విభజనలో భాగంగా ఏపీకి రావాల్సిన బకాయిలను చెల్లించకుండా నేటివరకు కాలయాపన చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఏపీని పట్టించుకోకుండా బాగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను మీకు వదిలిపోయినా ఆంధ్రప్రదేశ్‌కు కనీసం రావాల్సిన వాటిని చెల్లించకుండా ఉన్నా నువ్వు నేడు టీఆర్ఎస్ మరియు బీఆర్ఎస్ పేరుతో దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని కుటీల రాజకీయాలు చేస్తున్న విషయం ప్రజలకు తెలుసునని చెప్పారు. నీ ఆటలు ఏపీలో సాగవని ఆయన హెచ్చరించారు.

## సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆదోని,జనవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 2023 నూతన సంవత్సరంలో ఫించన్లు పెంచడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు నిజాముద్దీన్ కాలనీలో 39వ సచివాలయంలో ప్రజలతో కలిసి సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ సిఎం జగన్ రూ.2500ల పెన్షన్‌ను రూ.2750లకు పెంచడంతో అవ్వతాతల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఫించన్‌దారులు సిఎం జగన్,ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిభాయిపూలే జయంతి వేడుకలు

**ఆదోనిటౌన్, జనవరి03, ప్రభాతవార్త ;** మొదటి మహిళా ఉపాధ్యాయినీ సావిత్రిభాయిపూలే 192వ జయంతి సందర్భంగా మున్సిపల్ ఉపాధ్యాయుల సమాఖ్య మహిళా నాయకులు, ఉర్దూ బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సమీనా అఫ్రోజ్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పేద వెనకబడిన తరగతుల, బలహీనవర్గాలకు చెందిన బాలికల విద్యాభివృద్ ్ధకి, అభ్యుదయానికి సావిత్రిభాయిపూలే చేసిన సేవలను కొనియాడారు. అలాగే అనేక సమస్యల్ని అధిగమించి హెచ్ఎంగా, తోటి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచేవిధంగా సేవలు అందించినందుకు సూచకంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉపాధ్యాయుల యొక్క డీడీఓలైన మల్లికార్జున, అలీంసిద్ధిఖీ, ఏపీ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య వారి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంవత్సరంలో మున్సిపల్ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు కలగాలని కోరుకుంటున్నామన్నారు. పురపాలక ఉపాధ్యాయులందరూ మురికి వాడల్లోని, పేద విద్యార్థుల అభ్యున్నతికి పునరంకితం కావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మావతమ్మ, రాధ, పద్మాభాయి, ముంతాజ్బఏగం, కోమలి, నీలిమ, అర్షియా, నవీద్, హాజీరాబీ, ఆయేషా, అంజుమ్, అఫ్రోజ్, సభాకానమ్, దస్తగిరి, అనిల్‌కుమార్, జంగం బసవరాజు, కోటన్న, బుడుగు బసవరాజు, నూరుల్హాక్, ప్రతాప్‌రెడ్డి, ఆనంద్, సురేష్‌కుమార్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## 5న తలనీలాలు,టెంకాయల బహిరంగ వేలం

**దేవనకొండ,జనవరి 3,ప్రభాతవార్త :** కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు నందు శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థానంకు వచ్చే భక్తులు సమర్పించకోబడు తలనీలాలు పోగు చేసి తీసుకును హక్కు,టెంకాయలు విక్రయించుకొనుటకు ఈ నెల 5న గురువారం ఉదయం 11గంటలకు దేవాలయ ఆవరణ నందు అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి,కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డిలు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పాటదారుడు తలనీలాల వేలం పాటకు ముందు రూ.50వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. టెంకాయల వేలంపాటకు రూ.10వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. ఈ వేలంపాటకు కాలపరిమితి 29-01-2023 నుండి 28-01-2024వరకు ఉండునన్నారు. హెచ్చు పాటదారుని డిపాజిట్ తప్ప మిగతా వారి డిపాజిట్ వేలంపాట ముగిసిన వెంటనే వాపసు చేయబడునన్నారు. హిందూమతస్తులు తప్ప అన్యమతస్తులు వేలంపాటలో పాల్గొనరాదన్నారు. ఏ ప్రాంతంవారైనా వేలంపాటలో పాల్గొనవచ్చునన్నారు.

## శనగ పంటకు తెగుళ్లు : ఆలూరు ఏడిఎ సునీత

**ఆస్పరి,జనవరి 3,ప్రభాతవార్త :** పప్పుశనగ పంటలో బూడిద తెగుళ్ల వ్యాపించడం వలన రైతులు ఆందోళన చెందవద్దని పంటలో సాగులో జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని ఆలూరు ఏడిఎ సునీత తెలిపారు. మంగళవారం ఆస్పరి గ్రామరైతుల పప్పుశనగ పంట పొలాలను ఆలూరు వ్యవసాయ శాఖ ఏడిఎ సునీత,ఏఓ మునెమ్మలు పరిశీలించారు. ఈ సందర్భంగా శనగ పంట రైతులతో మాట్లాడుతూ శనగ పంటలో బూజు తెగుళ్ల నివారణకు కార్బెండజిమ్ 1గ్రా/ లీటరుకు పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ అధికార సలహాలు,సూచనలు పాటించి మంచి దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం స్థానిక కోరమాండల్,ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణ యజమానులు సక్రమంగా వ్యాపారం చేసుకోవాలని,రైతులను మోసం చేయడం,అధిక రేటు సరుకులను అమ్మడం చేయకూడదని అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ అనిల్‌కుమార్,విహెచ్ఏ జ్యోతిర్మయి,వాలంటరీలు,రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌సిసి కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా ఎల్లార్తి అర్జున్

**హొళగుంద,జనవరి 3,ప్రభాతవార్త :** ఆర్‌సిసి కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా ఎల్లార్తి అర్జున్ ఎన్నికయ్యారు. మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్‌సిసి కమిటీలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేసి రాయలసీమకు రావాల్సిన నీళ్ల,నిధులకై పోరాటం చేయడానికి నన్ను నమ్మి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధిగా బాధ్యతను అప్పగించినందుకు రాయలసీమ అభివృద్ధి కొరకు పాటుపడతానన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నావంతుగా భాగస్వామ్యం అవుతానని తెలియజేశారు.

## సుదూర ప్రాంతాలకు వాలంటరీ సేవలు

**మద్దికెర,జనవరి 3,ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఉన్న భగవాన్ దాస్ అనే వాలంటరీ ప్రతినెల 1వ తేదీ ఉదయం 1గంట వరకు వాలంటరీ సేవకుడిగా నియమించిన నాటినుండి పంపిణీలో అగ్రగామిగా నిలుస్తూ ఉదయం 5గంటల లోపు వందశాతం పంపిణీ చేసిప్రతినెల వస్తున్నాడని తోటి వాలంటరీలు అభినందనలు తెలుపుతున్నారు. మరో వాలంటరీ గ్రామానికి చెందిన జెల్లే శేఖన్న కొద్దిరోజులుగా అనారోగ్యం(డయాలసిస్) కారణంగా చికిత్స పొందుతున్న ఆయనకి వాలంటరీ నవీన్ కర్నూలు సమీపంలో గల విశ్వభారతి ఆసుపత్రికి వెళ్లి అక్కడ పెన్షన్ అందచేశారు. వ్యాధిగ్రస్తుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లాకాకుండ పెన్షన్‌దారులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి పెన్షన్ ఇచ్చే కార్యక్రమం అభినందనీయమని వాలంటరీకి కృతజ్ఞతలు తెలిపారు. అనేక మంది గ్రామానికి చెందిన వాలంటరీలు అనేక మంది చికిత్స పొందుతున్న ఫించన్‌దారులకు పించన్ పంపిణీ చేసిన దాఖలాలు ఉన్నాయి.

## ఘనంగా శ్రీ హజ్రత్ అబ్దుల్‌ఘని సాహెబ్ ఉరుసు

**కల్లుదేవకుంట(మంత్రాలయం),జనవరి 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన శ్రీ హజ్రత్ అబ్దుల్ ఘని సాహెబ్ ఉరుసు ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి.మతపెద్ద అయిన అనీఫ్ ఆధ్వర్యంలో సాహెబ్ మూల విరాట్‌కు ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు.ఈ ఉత్సవాల సందర్భంగా దర్గాను వివిధ రకాల రంగుల విద్యుత్ దీపాలు,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.భక్తులు తమ మొక్కులు తీర్చుకొని కానుకలు సమర్పించారు.తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు,ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి03,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వాహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## ఆవాజ్ కమిటీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**పత్తికొండ,జనవరి 3,ప్రభాతవార్త :** ఈ నెల 8,9వ తేదీల్లో గుంటూరులో జరిగే ఆవాజ్ కమిటీ 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్‌మహమ్మద్,ఫక్రుద్దీన్‌లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ ముస్లింలందరు ఒకేతాటిపైకి వచ్చి రాష్ట్ర మహాసభలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో ముస్లింల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గం నుండి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో ఆవాజ్ కమిటీ మహాసభలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**తుగ్గలి,జనవరి 3,ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక ఉల్లాసం ఉత్సాహంతో పాటు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడతుందని మారెళ్ల సర్పంచ్ సుగుణమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంసిబి మైదానంలో ఆర్గనైజర్ తలారి రాముడు ఆధ్వర్యంలో మారెళ్ల సర్పంచ్ సుగుణమ్మ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.30వేలు శివదాబా ఆర్ఎస్ పెండేకల్,2వ బహుమతి రూ.20వేలు కౌలుట్ల యాదవ్ సీనియర్ జర్నలిస్టు,3వ బహుమతి రూ.10వేలు మల్లికార్జునరెడ్డి,ఎస్‌బిఐ సిఎస్‌పి సెంటర్ నిర్వాహకులు పెండేకల్,4వ బహుమతి రూ.5వేలు స్థానిక జనసేన కార్యకర్తలు అందచేయడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటితో పాటు పలువురు గ్రామస్తులు,నిర్వాహకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**వెలుగోడు,జనవరి 3,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని సర్పంచ్ రజియాభీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగడగూడూరు గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 11 పింఛన్లను వై.యస్.ఆర్.సి.పి. నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, సర్పంచ్ చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కొలిమిగుండ్ల, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రముఖ సంఘ సంస్కర్త, భారత వీరనారీగా పేరుగాంచిన సావిత్రిభాయిపూలే జయంతిని పురస్కరంచుకొని కొలిమిగుండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. చింతలాయపల్లె ఎస్సీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సమత, బెలుం ఎస్సీ ప్రాథమిక పాఠశాల జ్యోతిలను యుటిఎఫ్ అధ్యక్షులు సుంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపిడిఓ సుబ్బరాజు ఎంఇఓ జిలానీ భాషా, అవుకు ఎంఇఓ శ్రీధర్‌రావు తదితరులు సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సమాజానికి ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్టీయు క్యాలండర్‌ను జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల, అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎస్టీయు శ్రీనివాసులు, యుటిఎఫ్ సుంకన్న, అర్‌జెయుపి నారాయణ రెడ్డి, పిఆర్‌టియు ప్రసాదు, రమణయ్య, దేవి, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో:** అంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు సుజాత, ప్రభావతి, జ్యోతి, నాగమ్మ, లక్ష్మీసంజీవిని, లీలామాధురి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జిలానీభాషా, హెచ్ఎం సోమశేఖర్, వైఎస్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ తొలి ఉపాధ్యాయినికి ఘన నివాళీలు

**నందికొట్కూరు,జనవరి 3,ప్రభాతవార్త:** భారతీయ సామాజిక ఉద్యమ కారిణి, భారత తొలి ఉపాధ్యాయిని మరియు రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిభాయిపూలేకు ఘనంగా నివాళీలు అర్పించారు. మంగళవారం మండల పరిధిలోని దామగట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో సర్పంచ్ మాదవరం సుశీలమ్మ సావిత్రిబాయి పూలే 192వ జయంతి సంధర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని 1848జనవరి 1వ తేదీన పూఫెలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి విద్యనేర్పి ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులందరు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలి

**దేవనకొండ,జనవరి 3,ప్రభాతవార్త :** మండలంలో రబీ పంట సాగు విస్తీర్ణం సాధారణంగా 18వేల ఎకరాలు కాగా ఇంతవరకు కేవలం 7వేల ఎకరాలు మాత్రమే ఈక్రాప్ చేయబడిందని కావున మిగిలిన రైతులందరు ఈక్రాప్ చేయించుకుని వేలిముద్రలు వేయాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం పొలంలో ఈక్రాప్ బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈక్రాప్ చేయించుకోకపోతే మద్దతు ధర,పంటల ఇన్సూరెన్స్,రైతుభరోసా లాంటివి లభించవని తెలిపారు. అలాగే పిఎం కిసాన్‌కు సంబంధించి మండలంలో సుమారుగా ఇంకా 2700మంది రైతులు ఇప్పటివరకు ఈకెవైసి చేయించలేదని ఈకెవైసి చేయించని వారికి పిఎం కిసాన్ డబ్బులు పడవని తెలియజేశారు. ఈకెవైసి జాబితాను మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాలలో ఉంచడం జరిగిందని కావున రైతులందరు గ్రామ వాలంటరీలు లేదా ఆర్‌బికె సిబ్బంది,మీసేవా ద్వారా ఈకెవైసి చేయించుకోవాలన్నారు.

## మహా ధర్న కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**హొళగుంద,జనవరి 3,ప్రభాతవార్త :**

ఈ నెల 5వ తేదీన కర్నూలులో జరుగు మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం రైతుసంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా లింగంపల్లి వెంకటేష్,అధ్యక్షులుగా హెచ్ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ పత్తి విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.80వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2022-23ఖరీఫ్ సీజన్‌లో కర్నూలు,నంద్యాల,అనంతపురం జిల్లాల్లో పత్తిపంట సాగు విస్తారంగా పెరిగిందన్నారు. 3జిల్లాల్లో కలిసి 2021లో 7లక్షల ఎకరాలు,2022 ఖరీఫ్‌లో సుమారు 9లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారన్నారు. గత ఏడాది వరి,వేరుశనగ,జొన్న వంటి పంటలకు గిట్టుబాటు దర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పత్తికి ఉన్నంతలో మెరుగైన ధర రావడంతో పత్తి పంట వైపు మొగ్గుచూపారన్నారు. దీనిని అవకాశంగా తీసుకుని ప్రైవేటు పత్తివిత్తన కంపెనీలు రకరకాల పేర్లతో కల్తీ విత్తనాలను రైతులకు అంటగట్టారన్నారు. దిగుబడి బాగావస్తుందని ధర కూడా గిట్టుబాటు అవుతుందనే ఆశతో పనులు సాగు చేసిన రైతులు కల్తీ విత్తనాలతో కుదేలయ్యారన్నారు.

## తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే

**ఆస్పరి,జనవరి 3,ప్రభాతవార్త :** స్త్రీ విద్య కోసం అహర్నిషలు శ్రమించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అని నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి అన్నారు. ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్ అకాడమిక్ డీన్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ ఆచారి మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి,ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య అని కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించార న్నారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసింద న్నారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికి కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునని కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అన్నారు. ఉపాధ్యాయులు రేష్మ, జ్యోత్స్న,రమ,శ్వేత, గంగమ్మ, నారాయణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**ఆదోని రూరల్,జనవరి 3,ప్రభాతవార్త :** సావిత్రిభాయి పూలే 192వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అరెకల్ గ్రామంలోని బిసి గురుకుల హాస్టల్‌లో సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమానత్వం-వివాహ వయసు అనే అంశంపై సెమినార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథులుగా ఆదర్శమిత్ర అధ్యక్షురాలు వాణి,గురుకుల బిసి హాస్టల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ నరసమ్మ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగాన్ అనే గ్రామంలో 1831 జనవరి 3న జన్మించిందన్నారు. భారతీయ సమాజంలో మహిళలు చదువుకోవడం,మహిళలు ఉద్యోగం చేయడం,ఆస్తిలో హక్కుకలిగి ఉండటం నిషేదం ఉన్న రోజుల్లో బాలికల చదువు కోసం అనే అవమానాలు,బెదిరింపులు ఎదుర్కొంటూనే బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేసి చదువులు నేర్పించిన భారతీయ మొదటి చదువుల తల్లి, మహిళా విద్యావేత్త సావిత్రిభాయి పూలే అన్నారు. అంతేకాదు వితంతువులను,మోసపోయిన మహిళలను చేరదీసి ఆశ్రయమిచ్చి ఆదుకునేందుకు తన చివరి శ్వాస విడిచేవరకు ప్రయత్నించారన్నారు. సావిత్రిభాయి పూలే తన 9వ యేట జ్యోతిరావు పూలేను 1840లో వివాహమాడిందని నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు అన్నారు. కేంద్రప్రభుత్వం మహిళల వివాహవయసును 21ఏళ్లకు పెంచే బిల్లును ప్రవేశపెట్టబోతుందని పార్లమెంట్‌లో మెజారిటీ ఉంది కనుక ఈ బిల్లు చట్టంగా మారుతుందన్నారు. కానీ ఈ విషయం లోతుగా పరిశీలించవలసిన అంశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం దీనిని హడావుడిగా ముందుకు తోసే ప్రయత్నం చేయకుండ స్టాండింగ్ కమిటీ ముందు పరిశీలనకు పంపాలనే ప్రతిపక్షాల ఆందోళన ఫలితంగా ప్రభుత్వానికి ఆ పని చేయక తప్పలేదన్నారు. వివాహ వయసు 21సం॥లకు పెంచి మహిళలకు సమానత్వం,సమాన హక్కులు కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగార్జున,అమ్రేష్, గౌస్,గణేష్ తదితరులున్నారు.

